[2010] 1 S.C.R. 582

విజయ్ కుమార్ శర్మ @ మంజు

వర్సెస్

రఘునందన్ శర్మ @ బాబురామ్ మరియు ఇతరులు

(సివిల్ అప్పీల్ నెం.89/2010)

జనవరి 5, 2010

[న్యాయమూర్తులు: శ్రీ R.V. రవీంద్రన్ మరియు శ్రీ K.S. రాధాకృష్ణన్]

*మధ్యవర్తి పరిష్కారము మరియు రాజీ చట్టము, 1996:*

*సెక్షన్లు 8(1), (3), 11 మరియు 15(2) – ఆర్డరు 7, నిబంధన 11 CPC తో చట్టము నందలి సెక్షన్ 8(1) ప్రకారము దాఖలు చేసిన దావా కొట్టివేతను సవాలు చేస్తూ దాఖలు చేయబడిన అప్పీలు విచారణలో వున్నప్పుడు మధ్యవర్తిని నియమించుట –* ***తీర్పు****: మధ్యవర్తి నియామకము కొరకు సెక్షన్లు 11 లేదా 15(2) ప్రకారము నివేదించబడిన దరఖాస్తు, ఏదైనా వ్యాజ్యము నందు సెక్షను 8 ప్రకారము నివేదించబడిన దరఖాసు విచారణలో వున్నందువలన, అది నిరోధింపబడలేదు, లేదా ప్రధాన న్యాయమూర్తి చేత నియమింపబడిన వ్యక్తి 11 లేదా 15(2) సెక్షన్ల ప్రకారం దాఖలు చేయబడిన దరఖాసు పరిశీలించి పరిష్కరించుటకు అడ్డురాదు. కాబట్టి, ప్రధాన న్యాయమూర్తి చేత సెక్షను 11 ప్రకారము నియమింపబడిన మధ్యవర్తి, మధ్యవర్తిత్వము నెరుపుటకు అడ్డంకి కాదు. అందువలన, ఆర్డర్ 7 మరియు రూల్ 1 CPC ప్రకారము నివేదింపబడిన దావా కొట్టివేయబడిన దాని అప్పీలు (ఆ వివాదము మధ్యవర్తిత్వము ద్వారా పరిష్కరింపబడవలసిన అవసరము వున్నప్పుడు అది ఒక ఆధారము కాదు), ఉన్నత న్యాయస్థానములో విచారణలో వున్నదన్న వాస్తవము, సెక్షను 11 ను సెక్షను 15(2) తో కలిపి చదివినప్పుడు ఒక వేళ ఆ అధికారికి మధ్యవర్తిని నియమించుట అవసరమని తోచినప్పుడు మధ్యవర్తిని నియమించుటకు, అది అడ్డంకి కాదు – వృత్తి సాధన మరియు పద్ధతి.*

*సెక్షన్ 7 – మధ్యవర్తి ఒప్పందము – తన కుమారుల మధ్య భవిష్యత్తులో యేదైనా వివాదము తలయెత్తితే దాన్ని ఒక మధ్యవర్తి చేత పరిష్కరింప చేసుకోవాలన్న తండ్రి ప్రకటన. తీర్పు: పిల్లలు లేదా ఆ వివాదానికి ఎవరతే కక్షిదారులో, వారు అట్టి వివాదము మధ్యవర్తి ద్వారా పరిష్కరింప*

*చేసుకోవాలన్న తండ్రి ప్రకటన మధ్యవర్తి ఒప్పందముగా పరిగణింపరాదు — ఒక వేళ వీలునామా కూడా అన్ని వివాదముల మధ్యవర్తిత్వానికి సూచింపబడినప్పటికి కూడా, అది వీలునామా వ్రాసిన వ్యక్తి యొక్క కోరికను వెల్లడించుట తప్ప, దాన్ని వారసుల మధ్య ఒక మధ్యవర్తి ఒప్పందముగా పరిగణించరాదు — అటువంటి కోరిక, అది ఋజువు చేయబడినప్పటికి కూడా, కక్షి దారుల మధ్యన వివాదము కొరకు దానిని వివాద పరిష్కారమునకు మధ్యవర్తికి సూచించుటకై ఒప్పుకొన్నా వ్రాతపూర్వకమైన ఒప్పందముగా అన్వయించరాదు — వీలునామా.*

*రాజ్ కుమార్ వర్సెస్ శివ ప్రసాద్ గుప్తా (ఏ ఐ ఆర్ 1939 కాల్ 500) వర్తించదని చెప్పబడింది.*

కేసు చట్టము సూచిక:

| | | |
|---|---|---|
| AIR 1939 Cal. 500 | వర్తించదు | పేరా 11 |

సివిల్ అప్పీలు అధికార పరిధి: సివిల్ అప్పీలు నెంబరు.89/2010.

రాజస్థాన్ న్యాయపాలన వున్నత న్యాయస్థానము, జైపూర్ న్యాయపీఠము యొక్క మధ్యవర్తిత్వ దరఖాస్తు నెం.72/2007 నందు 16-05-2008 నాడు ప్రకటించిన తీర్పు మరియు ఆదేశముల నుండి.

శ్రీ P.N. మిశ్రా, శ్రీ K.N. త్రిపాఠి, శ్రీ R.M.పట్నాయక్, శ్రీ H.P. సాహు మరియు శ్రీ V.K. సిద్ధార్థన్ అప్పీలుదారుల తరపున.

శ్రీ K.V. విజ్వంతన్, నేహ; శ్రీ సంజీబ్ పానిగ్రహి, శ్రీ వికాస్ మెహ్తా, శ్రీ జయనత్ K. మెహ్తా మరియు శ్రీ అమిత్ భండారీ, ప్రతివాదుల తరపున.

న్యాయస్థాము యొక్క తీర్పు న్యాయమూర్తి R.V. రవీంద్రన్ చే ప్రకటింపబడింది.

ఉత్తర్వు

1. అనుమంతి మంజూరు చేయబడింది. న్యాయవాదుల వాదనలను ఆలకించడమైనది.

2. మొదటి ప్రతివాది మరియు అప్పీలుదారు సోదరులు. మొదటి ప్రతివాది, అప్పీలుదా పైన తమ తండ్రి అయిన దుర్గా నారాయణ శర్మ 20-10-2005 నాడు స్వర్గస్తుడయినాడని, ఆయన

21-10-2003 నాటి, వీలునామా ద్వారా నెంబరు: బి-133, బాపు నగర్, జైపూర్ (సంక్షిప్తంగా "అవరణ") గల ఆస్తినందలి బాగాలను వారి యొక్క తండ్రి గారు తమకు సంక్రమింపచేసినదని, అప్పీలుదారు అన్ని భాగములను అనుభవించుతున్నాడని, ఆ వీలునామా ఆధారముగ, మొదటి ప్రతివాది వాటిని తనకు స్వాధీనపరుచవలసి వుందని కోరుతూ, అప్పీలుదారునికి వ్యతిరేకముగా ఒక దావా (పౌర దావా నెం.100/2006) దాఖలు చేసినాడు. వీలునామా ప్రకారము దానిని అమలు పరచుటకు అధికారము పొందిన వ్యక్తులను ప్రతివాదులు 2 మరియు 3 కక్షిదారులుగా చేర్చబడినారు.

3. తన వంతుగా, ఇచ్చటి అప్పీలుదారుడు, అట్టి పూర్వీకుల ఆస్తిని విభజించి 1/6 వంతు భాగము ప్రత్యేకముగా తనకు స్వాధీన పరుచమని పౌర వ్యాజ్యము నెం.53/2007 ను దాఖలు చేసినాడు. అతను, మొదటి ప్రతివాది ప్రతిపాదించిన తేదీ:21-10-2003 నాటి వీలునామా కల్పితమనీ, నిరార్ధకమైనది మరియు చెల్లనిదని ప్రకటనను కోరినాడు. అట్టి విభజన దావా యందు, మొదటి ప్రతివాది మరియు అతని కుమారులు ప్రతివాదులు 1 మరియు 6 గా, అప్పీలుదారుడు మరి ఒక సోదరుడు మరియు ముగ్గురు సోదరీమణులు ప్రతివాదులు 2 నుండి 5 గా, అతని యొక్క వేరొక సోదరుడి కుమారుడు, యెవరైతే దత్తతకు యివ్వబడినాడో అతను ప్రతివాది 7, వీలునామా ప్రకారముగా దానిని అమలు పరచుటకు అధికారము పొందిన వారు ప్రతివాదులు నెం.8 మరియు 9 గా చేర్చబడినారు.

4. విచారణ కొరకు ఈ రెండు కలిపివేయబడినవి. ప్రతివాదులు 2 మరియు 3, దుర్గనారాయణ శర్మ వీలునామాను అమలు చేయుటకు అనుమతి పొందినవారు, ఆ దావాల యందు, మధ్యవర్తి పరిష్కారము మరియు రాజీ చట్టము, 1996 (సంక్షిప్తంగా "చట్టము") నందలి 8వ సెక్షను ప్రకారము, మృతుడైన, దుర్గనారాయణ శర్మ 15-10-2005 నాడు, తన యొక్క మరణము నాకు కొద్ది కాలము ముందు, ఒక వేళ వీలునామాను గూర్చి ఏదైనా వివాదము తలయెత్తితే, అది శ్రీ U.N. భండారీ, వకీలు గారి చేత పరిష్కరింపబడాలని, రెండు దావాలకు చెందిన కక్షిదారులు, దుర్గనారాయన్ శర్మ గారి పిల్లలు మరియు మనుమలు అయినందువలన, వారు అట్టి ప్రకటనకు కట్టుబడి వుండాలని, మరియు ఆ రెండు దావాల యొక్క పరిష్కరించవలసిన విషయము మధ్యవర్థిత్వము చేత పరిష్కరింవలసి వున్నదని పై ప్రకటన యందు పేర్కొన్నారని ఒక దరఖాస్తు దాఖలు చేసినారు. విచారణ న్యాయస్థానము అట్టి ధరఖాస్తును ఆలకించి, 19.9.2007 నాటి ఉత్తర్వుల ద్వారా ఆ వివాదములు మధ్యవర్తిత్వము ద్వారా పరిష్కరింపవలెనని ఉన్నందువల్ల,

విచారణ న్యాయస్థానము ఆ రెండు దావాలను, CPC నందలి ఆర్డర్ 7 నందలి రూల్ 1 (సంక్షిప్తంగా "కోడ్") ప్రకారము కొట్టివేయబడింది.

5. 19.9.1997 నాటి ఉత్తర్వుల ద్వారా ఖిన్నుడైన, అప్పీలుదారుడు, మధ్యవర్తిత్వానికి ఎలాంటి ఒప్పందము లేదని, అట్టి దావాను కొట్టివేయుటకు ఎలాంటి ఆధారములు లేవని, ఉన్నత న్యాయస్థానము యొక్క ఒక ద్విసభ్య ధర్మాసనము, అట్టి అప్పీలు యెందుకు విచారణకు స్వీకరించకూడదో తెలియచేయాలని కోరుతూ, 14.11.2007 నాటి ఉత్తర్వుల ద్వారా, 19.9.2007 నాటి ఆదేశాలను నిలిపివేసింది.

6. మొదటి ప్రతివాది విచారణ న్యాయస్థానము యొక్క తీర్పును అంగీకరిస్తూ, తన తండ్రి గారి ప్రకటనల యందు పేర్కొనబడిన ఏకైక మధ్యవర్తియగు శ్రీ U.N. భండారీ ముందు తన యొక్క హక్కును ప్రతిపాదిస్తూ వివరాలను, తాను పౌర వ్యాజ్యము నెం.100/2006 నందు తెలిపిన ఉపశమనములను కోరుతూ, పత్రములను దాఖలు చేసినాడు. శ్రీ U.N. భండారీ అప్పీలుదారునికి మరియు హక్కు కలిగి దరఖాస్తుదారులు కాని వారికి నోటీసు జారీ చేసినాడు. అప్పీలుదారుడు శ్రీ U.N. భండారీ ముందు, కక్షిదారుల మధ్య మధ్యవర్ధిత్వమునకు ఒప్పందము లేదని, అతని విచారణ పరిధికి అభ్యంతరపెట్టినాడు. అతడు తాను గాని మొదటి ప్రతివాది గాని, శ్రీ U.N. భండారీ మధ్యవర్తిగా వుండుటకు తమ సమ్మతిని తెలుపు , అతని తండ్రి యొక్క ప్రకటన యందు సంతకము చేయలేదన్న విషయాన్ని స్పష్టపరచినాడు. అతను, విచారాణ న్యాయస్థానము యొక్క 19.9.2007 నాటి ఉత్తర్వులను ఉన్నత న్యాయస్థానము నిలిపి వేసిందన్న విషయాన్ని శ్రీ U.N.భండారీ దృష్టికి తెచ్చినాడు. అతను శ్రీ భండారీకి పక్షపాత ధోరణిని ఆపాదిస్తూ అతని కొనసాగింపును సవాలు చేసినాడు. ఈ పరిస్తితులందు 17.11.2007 న శ్రీ భండారీ, తనంతట తానుగా, మధ్యవర్ధిత్వము నుండి విరమించుకొన్నాడు. అట్టి విరమణ వలన, మొదటి ప్రతివాది చట్టము యొక్క సెక్షను 11(6) తో పాటు సెక్షన్ 14(1)(b) మరియు 15 (2) తో కలిపి చదివిన ప్రకారముగా ఒక స్వతంత్ర మధ్యవర్తి నియామకమునకై దరఖాస్తు చేసినాడు. గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి చేత నియమింపబడినవాడు, ఈ విషయాన్ని ఆలకించిన అనంతరము 16.5.2008 నాటి ఉత్తర్వులను ప్రశ్నించిన దరఖాస్తును అనుమతిస్తూ, వివాదాలను పరిష్కరించుటకు ఒక మధ్యవర్తిని నియమించినాడు. ప్రత్యేకమైన అనుమతితో, ఇట్టి ఉత్తర్వులు, ఈ అప్పీలు నందు సవాలు చేయబడినవి.

7. అప్పీలుదారు యొక్క మొదటి వాదన యేమంటే – యెప్పుడైతే ( అప్పీలుదారుడు మరియు ప్రతివాదుని మధ్య చెల్లదగిన మధ్యవర్థిత్వ ఒప్పందము వున్నదా) అన్న ప్రశ్న ఉన్నత న్యాయస్థానము నందు S.B. సివిల్ మొదటి అప్పీలు నెం.664/2007 నందు విచారణలో వున్నపుడు గౌరవ ప్రధాన న్యాయమూర్తి యొక్క నియామకుడు చట్టము యొక్క సెక్షను 11, 14 మరియు 15 ప్రకారము అదే ప్రశ్న కలిగి వున్నపుడు, అట్టి దరఖాస్తు స్వీకరించి పరిష్కరించకుండా ఉండవలిసినది. విచారణ న్యాయస్థానము యొక్క 19.9.2007 నాటి, కక్షిదారులు వారి యొక్క వివాదములు మధ్యవర్తి ద్వారా పరిష్కరించుకోవాలి. ఉత్తర్వు, అప్పీలు విచారణలో వున్నందు వలన, ఉన్నత న్యాయస్థానము చేత నిలిపివేయబడి S.B. సివిల్ మొదటి అప్పీలు నెం.664/2007 మరియు 19-9-2007 నాటి మధ్యంతర నిలుపుదల ఉత్తర్వులు నిల్పుదల చేసినందున, ఉన్నత న్యాయస్థానము యొక్క 14-11-2007 నాటి ఉత్తర్వులు, విచారణలో వున్నందు వలన, ప్రధాన న్యాయమూర్తి యొక్క నియుతుడు, మధ్యవర్తి నియామకమునకు చేసిన దరఖాస్తును విచారించకుండా వుండి, అతను అప్పీలు నందు ఉత్తర్వులకై వేచి వుండవలసింది. ఒకవేళ విచారణలో వున్న మొదటి అప్పీలు నందు (కోడ్ యొక్క ఆర్డర్ 7 రూల్ 1 ప్రకారము దావాను కొట్టివేసిన తీర్పును సవాలు చేసినది) కక్షిదారుల మధ్యన మధ్యవర్థిత్వమునకు ఒప్పందము లేదని లేదా ఒకవేళ న్యాయస్థానము కక్షిదారులను మధ్యవర్తిత్వమునకు పంపుటకు తిరస్కరించిన, దావా విచారించవలసి వస్తుందని మరియు అందువలన అది పరస్పర విరుద్ధమైన తీర్పులకు దారితీస్తుందని మనవి చేయడమైనది.

8. చట్టము నందలి సెక్షన్ 8, సంబందించినంత వరకు క్రింద స్వీకరించ బడింది:

> "8. మధ్యవర్తిత్వ ఒప్పందం ఉన్న చోట పక్షాలను మధ్యవర్తిత్వానికి సూచించే అధికారం.- (1) మధ్యస్థ ఒప్పందానికి లోబడి ఉన్న అంశంలో చర్య తీసుకోబడిన న్యాయ అధికార సంస్థ, ఒక పక్షం తన వివాద సారాంశంపై మొదటి ప్రకటన సమర్పించే సమయానికి ముందు దరఖాస్తు చేసినట్లైతే, సంబంధిత పక్షులను మధ్యస్థ ప్రక్రియకు పంపవలసిన అవసరం కలదు.
>
> (2) ఉప-విభాగం (1) లో సూచించబడిన దరఖాస్తు అసలు మధ్యవర్తిత్వ ఒప్పందం లేదా దాని యొక్క సముచితంగా ధృవీకరించబడిన కాపీతో పాటు ఉంటే తప్ప స్వీకరించబడదు.

(3) సబ్–సెక్షన్ (1) కింద దరఖాస్తు చేసుకున్నప్పటికీ మరియు ఈ సమస్య న్యాయవ్యవస్థ ముందు పెండింగ్‌లో నిర్మాణం, మధ్యవర్తిత్వాన్ని ప్రారంభించవచ్చు లేదా కొనసాగించవచ్చు మరియు మధ్యవర్తిత్వ తీర్పు ఇవ్వవచ్చు."

9. సెక్షన్ 8 యొక్క సబ్–సెక్షన్ (3) ప్రకారము ఏ న్యాయస్థానములోను విచారణలో వున్న దరఖాస్తు, మధ్యవర్తిత్వము ఆరంభించుటకు గాని కొనసాగించుటకు మరియు మధ్యవర్థిత్వ తీర్పును గాని మంజూరు చేయుటకు ప్రతిబంధకము కాదని స్పష్టము చేస్తుంది. ఈ నియమము యొక్క ఉద్దేశ్యము, మధ్యవర్తిత్వములో కక్షిదారునిగా వున్న యే కక్షిదారుని యేదేని దావా దాఖలు చేయుటకు గాని లేదా యితర కక్షిదారుని చేత సెక్షను 8 ప్రకారము యేదేని దరఖాస్తును దాఖలు చేయుటకు గాని అది నిషేదించబడదు లేదా అది యే కక్షిదారును కూడా మధ్యవర్తిత్వ ధర్మాసనము ముందు, మధ్యవర్తిని నియమించుటకై యేదేని కార్యవర్తనములను ఆంరంభించుటను నిరోధించదు. సెక్షన్ 8 యొక్క నిర్దిష్టమైన సబ్ సెక్షన్ (3), సెక్షన్ 8(1) ప్రకారము విచారణలో వున్న ఏ దరఖాస్తు కూడా మధ్యవర్థిత్వమును ఆరంభించుటకు గాని కొనసాగించుట యందు గాని అడ్డురావని మరియు మా అభిప్రాయము నందు సెక్షన్ 11 లేదా సెక్షన్ 15(2) చట్టము, మధ్యవర్తిని నియమించుట కొరకు, సెక్షన్ 8 ప్రకారము దరఖాస్తు యేదేని దావాలో విచారణలో వున్న కారణము చేత, అది ప్రధాన న్యాయమూర్తి చేత నియుక్తుడైన అధికారిని సెక్షన్ 11 మరియు 15(2) ప్రకారము దాఖలు చేసిన దరఖాస్తులను పరిశీలించుటకు గాని పరిష్కరించుటకు గాని ప్రతిబంధకములు కావు. ఇది, ఒకవేళ, సెక్షన్ 11 ప్రకారము ప్రధాన న్యాయమూర్తి చేత నియుక్తుడైన అధికారి చేత మధ్యవర్తి నియమింపబడినట్లయితే, ఆ మధ్యవర్తిని ఏది కూడా మధ్యవర్తిత్వములో పురోగమించుటకు నిరోధించదు అన్నది అనుసరిస్తుంది. ఆర్డర్ 7 రూల్ 11 CPC (అట్టి వివాదాలు మధ్యవర్తిత్వములో పరిష్కరింపబడాలి అన్న ఆధారముతో) ప్రకారము కొట్టివేయబడిన అప్పీళ్ళు ఉన్నత న్యాయస్తానము నందు విచారణలో వున్నాయన్న కారణము, సెక్షన్ 11 ను సెక్షన్ 15(2) తో కలిపి చదివినప్పుడు, ఒక వేళ అధికారి సెక్షన్ 11 అధికారి మధ్యవర్తిని నియమించుట అవసరమని భావించినప్పుడు, అవి ప్రతిబంధకాలు కావు. అందువలన, అప్పీలుదారుడి మొదటి వాదన తిరస్కరింపబడవలసినదైనది.

10. అప్పీలుదారుడి తదుపరి వాదన యేమంటే, వివాదమునకు సంబంధించిన కక్షిదారులు మధ్యవర్తిత్వ ఒడంబడిక చేసుకోలేదని, చట్టము నందలి సెక్షన్ 7 ప్రకారము వారి మధ్య మధ్యవర్తిత్వ ఒడంబడిక వాస్తవంగా లేదని అందువలన అట్టి అధికారి చట్టము యొక్క సెక్షన్ 11 ప్రకారము మధ్యవర్తిని నియమించుట సమర్థనీయము కాదు.

11. అట్టి గౌరవనీయుడైన నియుక్తుడు, ఒక వేళ వీలునామా యందు, వీలునామాదారుడు మధ్యవర్తిత్వమునకు ఒక నియమము యేర్పరచినట్లయితే, అట్టి మధ్యవర్తిత్వ ఒడంబడిక కక్షిదారుల చేత సంతకము చేయబడవలసిన అవసరము లేదని, అట్టి నియమము, ఆయన మరణానంతరము, అతని పిల్లలను/వారసులను బద్ధులను చేస్తుందని తీర్పునిచ్చినాడు. వారసుల మధ్య యేదేని వివాదము తలయెత్తుతే, అతను వీలునామా యందు మధ్యవర్తిత్వమును పొందుపరుస్తూ వున్న నియమము, చట్టము నందలి 7వ సెక్షన్ ప్రకారము మధ్యవర్తిత్వమునకు వొడంబడికగా, వారసుల మధ్య యేదేని వివాదమును పరిష్కరించుట వుద్దేశింపబడుతుంది. ఇచట అతను కలకత్తా వున్నత న్యాయస్థానము యొక్క *రాజ్ కుమార్ వర్సెస్ శివ ప్రసాద్ గుప్తా (ఏ ఐ ఆర్ 1939 కాల్ 500)* నందు ఆధారపడినాడు. అందు, ఉమ్మడి కుటుంబము యొక్క ఆస్తులకు సంబంధించిన వివాదము, ఒక వేళ అవి కుటుంబ లాభము కొరకు అయినట్లయితే, మధ్యవర్తిత్వమునకు నిర్దేశించు అధికారము తండ్రికి కలదని, అట్టి నిర్దేశము నందు మధ్యవర్తి చేత జారీ చేయబడిన తీర్పు, మైనర్లతో సహ, అందరూ కుటుంబ సభ్యులను బద్ధులను చేస్తుందని గమనించినారు.

12. మా యొక్క దృష్టి నందు, అట్టి తీర్పు, మా ముందు వున్న ప్రశ్నకు ఎలాంటి సంబంధము లేదని, చట్టము నందలి సెక్షన్ 7 నందు చూపబడినట్లు, యేదైనా మధ్యవర్తిత్వ ఒడంబడిక కలదని నిర్ణయించుటకు యెలాంటి సహాయకారి కాదు. సెక్షన్ 7 “మధ్యవర్తిత్వ ఒడంబడికను “కక్షిదారుల మధ్య ఒడంబడిక, వారి మధ్య తలెత్తిన వివాదాలు కానీ ఏవైనా, తమ మధ్య గల చట్టబద్ధమైన బాధ్యత వల్ల తలెత్తే వివాదాలు కానీ, ఒప్పంద బద్ధమైనవి కానీ లేక ఏవైనా మధ్యవర్తిత్వమునకు నివేదించుకొనుటగా నిర్వచిస్తుంది. 7వ సెక్షన్ యొక్క సబ్–సెక్ష (2) మరియు (3) మధ్యవర్తిత్వ ఒడంబడిక వ్రాతపూర్వకముగా వుండాలని ( వొప్పందమునందు మధ్యవర్తిత్వ నిబంధనగా కానీ లేదా ఒక ప్రత్యేకమైన ఒడంబడిక) గాని వుండవలిసిన అవసరమున్నది. సెక్షన్ 7 నందలి సబ్–సెక్ష (4), ఏ సందర్భము నందు మధ్యవర్తిత్వ ఒడంబడిక, వ్రాతపూర్వకముగా వున్నది, పరిశీలించబడుతుందో, అనునది, ఈ క్రింద ఉదహరించబడింది.

“7(4) ఒక మధ్యవర్తిత్వ ఒప్పందం లిఖితపూర్వకంగా ఉంటే అది క్రింది వాటిలో ఉంటుంది

(a) పక్షాలు సంతకం చేసిన పత్రం;

(b) ఒప్పందం యొక్క రికార్డును అందించే లేఖలు, టెలిక్స్, టెలిగ్రామ్‌లు లేదా ఇతర టెలికమ్యూనికేషన్ మార్గాల మార్పిడి ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా కమ్యూనికేషన్‌తో సహా; లేదా

(c) ఒప్పంద ఉనికిని ఒక పక్షం ఆరోపిస్తూ మరొక పక్షం తిరస్కరించబడకుండా, వాదన మరియు రక్షణ ప్రకటనల మార్పిడి.

13. మధ్యవర్తిత్వాన్ని సూచిస్తూ లేదా నమోదు చేయబడిన వాటి సూచిస్తూ లేదా ఈ వ్యాజ్యము నందు, సమ్మతించిన విధంగా, వివాదానికి సంబంధించిన కక్షిదారుల మధ్య సంతకము చేసిన పత్రము, లేదా యేదైనా, లేఖల మార్పిడిని, టెలేక్ , తంతి (లేదా యితర తంతి వార్తలకు సంబంధించిన) లేదు. హక్కుల గురించిన వివరణ పట్టిక గాని లేదా ఎప్పుడైతే మధ్యవర్తిత్వమును గురుంచి నిందారోపణ వుందో దాని గురించిన రక్షణ ఒక కక్షిదారుని చేత నిరాకరింపబడినదో, దాని గురించిన వివరణ మేమియు లేదు. వేరొక విధంగా చెప్పాలంటే, సెక్షన్ 7 లో నిర్వచించినట్లుగా మధ్యవర్తిత్వమును గురుంచిన ఒప్పందమేమీ లేదు. *జగదీష్ చందర్ వర్సెస్ రమేశ్ చందర్* – 2007 (5) SCC 519– నందు, ఈ న్యాయస్థానము ఈ విధంగా తీర్మానించింది.

> "చట్టము నందలి సెక్షన్ 11 ప్రకారము ప్రధాన న్యాయమూర్తి చేత గాని లేక అతని నియుక్తుడి చేత గాని మధ్యవర్తి గాని/మధ్యవర్తి ధర్మాసనమును గాని నియమించు అధికారమును అమలు చేయుటకు, చట్టము నందలి సెక్షన్ 7 లో నిర్వచించిన విధంగా మధ్యవర్తిత్వ ఒప్పందము వుండుట అనునది పూర్వ నిర్ణయము. పరస్పర అంగీకారముతో మధ్యవర్తిత్వ ఒప్పందము లేనప్పుడు, ఇరు పక్షాల మధ్య వివాదములను పరిష్కరించుటకు మధ్యవర్తిని నియమించుట అనుమతించ తగినది కాదు."

14. ప్రతివాదులు వీలునామా మీద ఆధారపడుతున్నారు, అయితే అప్పీలుదారుడు వీలునామా యొక్క వునికిని నిరాకరిస్తున్నాడు. పైన సూచించిన విధంగా, వీలునామా యొక్క చట్టబద్దత అప్పీలుదారుడు మరియు మొదటి ప్రతివాది దాఖలు చేసిన రెండు పౌర దావాల యందు పరిశీలనార్ధము విచారణలో వున్నది. ఆరోపించబడిన వీలునామా, ఒప్పుకున్నట్లుగా, అయితే గౌరవనీయుడైన నియుక్త, వీలునామా మధ్యవర్తిత్వమును పొందుబాటు చేస్తుందన్న తప్పిదమైన వూహతో, మధ్యవర్తిత్వానికి ఎలాంటి నియమము కలిగిలేనప్పటికి, ముందుకు సాగినాడు. ఒకవేళ వీలునామా, వివాదములను మధ్యవర్తిత్వమునకు పంపుటకు, సమకూర్చినప్పటికి కూడా, అది వీలునామా యందలి వివాదములను మధ్యవర్తిత్వము ద్వారా పరిష్కరించుకోవాలి అనే కోరికను మాత్రమే సూచిస్తుందని, కానీ దాన్ని వారసుల మధ్య మధ్యవర్తిత్వ ఒడంబడికగా పరిగణించరాదు. ఈ కేసు నందు ప్రతివాదుల ప్రకారము మధ్యవర్తిత్వమునకు చెందిన నియమము వీలునామాలో లేదు, కానీ దుర్గనారాయన్ శర్మ గారిచే తదుపరి చేయబడినట్లుగా ఆరోపించబడిన ప్రకటన యందు,

28-12-2003 నాటి వీలునామా గురుంచి ఏదైనా వివాదము తలెత్తుతే దానిని తన స్నేహితుడైన U.M.భండారీ, వకీలు, ఏకైక మధ్యవర్తికి సూచించాలని వుంది, మరియు అతని నిర్ణయమే అంతిమమని మరియు దానికి కక్షిదారులను కట్టడి చేస్తుందని పేర్కొన్నాడు. ఎలాంటి భవిష్య వివాదమైన, అది వారు సూచించిన మధ్యవర్తి ద్వారానే పరిష్కరించుకోవాలన్న, ఆయన ఏకపక్ష నిర్ణయము, ఊహకు అందని రీతిలో కూడా, పిల్లల మధ్య కానీ, అతని యే పిల్లలైతే అట్టి వివాదానికి కక్షిదారులు అవుతారో, అది వారి మధ్య, మధ్యవర్తిత్వ ఒప్పందముగా పరిగణించరాదు. అట్టి ప్రకటన, ఒకవేళ ఏదైనా వివాదము తలెత్తుతే, తన పిల్లలు, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలన్న ఆయన యొక్క ప్రేమపూర్వక నమ్మక భావ వ్యక్తీకరణగా, ఉత్తమంగా, అట్టి ప్రకటనను పరిగణించవచ్చు. వారు ఏదైనా వివాదమునకు కక్షిదారులు అయినట్లయితే, వారు తండ్రి యొక్క సలహాను వింటారా లేదా అన్నది, పిల్లల యొక్క అభీష్టము. తండ్రి యొక్క కోరిక అట్లాంటి ప్రకటన తెలుపబడినప్పుడు, ఒకవేళ అది ఋజువుపరుచబడినా, దాన్ని వివాదమును మధ్యవర్తిత్వమునకు, కక్షిదారుల మధ్య వ్రాతపూర్వకముగా జరిగిన ఒప్పందముగా అన్వయించరాదు.

15. కాబట్టి, కక్షిదారుల మధ్య మధ్యవర్తిత్వమునకు ఒప్పందము లేదని అభిప్రాయపడుతున్నాము మరియు గౌరవ నియామకుడు కక్షిదారుల మధ్య మధ్యవర్తిత్వ ఒప్పందము వున్నదని, చట్టము నందలి సెక్షను 15 (2) ప్రకారము అట్టి దరఖాస్తును ఆమోదిస్తూ మధ్యవర్తిని నియామకము చేయుట యందు తీవ్రమైన తప్పిదము చేసినాడు.

16. పైన పరిశీలించబడి నిర్ణయించినది యేమంటే – అసలు మధ్యవర్తిత్వ ఒప్పందము వున్నదా లేదా అని మాత్రమే?. మేము ప్రతివాదులు ప్రతిపాదించినట్లుగా మరియు అప్పీలుదారుడు నిరాకరించినట్లుగా శ్రీ దుర్గనారాయన్ శర్మ గారి చేత 21-10-2003 నాటి వీలునామా కానీ లేదా 15-10-2025 నాటి ప్రకటన కానీ పరీక్షించుట గాని అవి ఉనికిలోన వున్నదా? లేదా? వాటి యొక్క చెల్లుబాటును గూర్చి యెలాంటి నిర్ణయాన్ని నమోదు చేయలేదు.

17. పైన వివరించిన వాటి దృష్ట్యా, ఈ అప్పీలు అనుమతించబడి ఇక్కడ ప్రశ్నించబడిన గౌరవ ప్రధాన న్యాయమూర్తి యొక్క నియమకుడి చేత చేయబడిన మధ్యవర్తి నియామకము చేయు ఉత్తర్వులను కొట్టివేయడమైనది.

అప్పీలు అనుమతించబడినది.

అనువదించబడిన ఆంగ్ల పుటలు: 9

సంబంధిత అనువదించబడిన తెలుగు పుటలు: 12

అనువాదకుడు: BVS